చెత్తాచెదారం తొలగింపు


నాడు రామకృష్ణ వీధిలో పేరుకుపోయిన చెత్తకుప్పలు

అల్విన్‌కాలనీ: 'చెత్తాచెదారం తొలగించండి'శీర్షికన శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త డంపింగ్ ప్రాంతంగా మారి ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై 'సాక్షి'లో శనివారం వార్తాకథనం ప్రచురితమైంది. జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది జేసీబీ సహాయంతో చెత్తను ఎత్తి దూర ప్రాంతానికి తరలించారు. దీంతో స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..


నేడు జేసీబీ సహాయంతో తొలగిస్తున్న చెత్తకుప్పలు

మల్కాజ్‌గిరి ఈసారి బీజేపీదే: ఈటల



కూకట్‌పల్లి ఎస్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, తదితరులు

కూకట్‌పల్లి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఈసారి మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం కూకట్‌పల్లి ఎస్‌కేఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్, గౌరవ అతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దేశం రూపురేఖలు మారిపోయాయని, టెర్రరిస్టుల దాడులు లేవని తెలిపారు. మాధవరం కాంతరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని, విద్యావంతులు, మేధావులు, సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ లీగల్ సభ్యులు రామచంద్రరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్‌రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కమిటి సభ్యులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కూకట్‌పల్లి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం శనివారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు బీజేపీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించిన బీజేపీ అనేక ఒడిదుడుకులకు నిలబడి నేడు దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా రూపాంతం చెందిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 400పైగా స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమశేఖర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, చలపతిరావు, రాము, అనిల్, సంతోష్, అర్జున్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మోతీనగర్: బీజేపీఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ కమిటీ హాలులో బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయకుమార్, సెక్రెటరీ బొంత హరికృష్ణ, నాయకులు ఏడుకొండలు, చెల్లయ్య, నార్లపురం శ్రీనివాస్, కమ్మరి రామకృష్ణ, పులిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, రవియాదవ్, జలంధర్, పూజారామ్ తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ జెండా ఎగరవేసిన కాంతారావు, బీజేపీ నాయకులు తదితరులు


జెండాను ఆవిష్కరించిన శ్రీనివాస్ యాదవ్

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి భేటీ

అల్విన్‌కాలనీ: చంద్రగార్డెన్స్‌లో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్‌యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొనున్నారు.

నేడు ఇఫ్తార్ విందు

మోతీనగర్: అల్లాపూర్ ఎస్‌డీ ఫంక్షన్ హాలులో మహిళలకు నేడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ సబిహా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొనున్నారు.

వినూత్న రీతిలో ఈటల ప్రచారం


ఫ్లాష్‌మాబ్‌తో ప్రచారం నిర్వహిస్తున్న యువకులు

మూసాపేట: బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రచారం వినూత్న రీతిలో సాగుతోంది. పలువురు కళాకారులు, యువకులు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. శనివారం మూసాపేట డివిజన్ హనుమాన్ చౌక్‌వద్ద రాజేందర్‌కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాటలతో ఫ్లాష్‌మాబ్ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించారు.

వారాంతపు కూరగాయల సంత

మోతీనగర్: మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీలో ప్రతి ఆదివారం వారాంతపు కూరగాయల సంత కొనసాగుతుంది. ఈ సంతలో తాజా కూరగాయలు, పండ్లు, పూలు, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు అందుబాటులో ఉంటాయి. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్ చౌరస్తా, సెంట్రల్ అల్లాపూర్‌శ్రీ వివేకానంద నగర్, శ్రీ గణేష్ నగర్, ఆర్‌కే సొసైటీలలో కూడా వారాంతపు కూరగాయల సంత కొనసాగుతుంది.

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు శనివారం కిలోకి రూపాయలలో ఈ విధంగా ఉన్నాయి. టమాట 17, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జిమిర్చి 28, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజి 18, బీన్స్ 45, క్యారెట్ 23, గోబిపువ్వు 18, దొండకాయ 18, చిక్కుడుకాయ 45, గోరుచిక్కుడు 23, బీట్‌రూట్ 23, క్యాప్సికం 65, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 16, సొరకాయ 7, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 10 నుంచి 15, అరటికాయ 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 18, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 55 నుంచి 60, మునగకాయలు 4 నుంచి 5, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 200, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగ నూనె 165, పామాయిల్ నూనె 97.

బడుగుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

మోతీనగర్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కే జావిద్ ఆలీ అన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వి.రామారావు నగర్ నుంచి తుక్కుగూడలో జరిగే జనజాతర సభకు ఎస్‌కే జావిద్ ఆలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కుగూడకు తరలి వెళ్లిన వారిలో ఎం. నరసింహ యాదవ్, వెంకట్, రఫీ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

10న పీఎఫ్ ఖాతాదారుల కోసం 'నిధి ఆప్‌కే నికత్'

మూసాపేట: కూకట్‌పల్లిలో ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయంలో 'నిధి ఆప్‌కే నికత్'నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ డాక్టర్ హేమంత్ తెలిపారు. ఈ నెల 10న ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ టెర్మినల్‌లో గల రెండో అంతస్థులోని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని, కూకట్‌పల్లి, మియాపూర్ లింగంపల్లి, బీహెచ్ఇఎల్, జీడిమెట్ల, సనత్‌నగర్‌లలోని ఖాతాదారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్‌లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్‌కుమార్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి.బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఎమ్మెల్సీ అమీర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్‌కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అందులో అందరూ కలిసి పాల్గొనటం మత సామరస్యానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ హుస్సేన్ మహమ్మద్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేష్మ, నాయకులు బాణాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై శిక్షణ

హఫీజ్‌పేట్: చందానగర్‌లోని అంబేడ్కర్ కళ్యాణ మండపంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఓపీఓలకు శనివారం ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, చందానగర్ డీసీ వంశీకృష్ణలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఫారం 12లపై సుమారు 229 మంది ఓపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారన్నారు.

పిన్న వయస్సు యోగా శిక్షకురాలు ఆర్యాహి

పంజగుట్ట: భారతదేశంలోనే అత్యంత చిన్న వయస్సు యోగా గురువుగా ముంబైకి చెందిన ఆర్యాహి గుర్తింపు పొందింది. కేవలం ఏడు సంవత్సరాల వయస్సులోనే యోగా గురువుగా శనివారం సోమాజిగూడలోని భోధీ యోగా ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపక డైరెక్టర్ అశోక్ కుమార్ వంకినేని చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. వీరి ఇంట్లో ఆర్యాహి తల్లి దీప్తి అగర్వాల్, తండ్రి శరత్, సోదరుడు ఆతీక్ష్ అందరూ యోగా గురువులే కావడం విశేషం. ఆర్యాహితో పాటు ఖైరతాబాద్, ఆనంద్‌నగర్‌కు చెందిన ఎనిమిది సంవత్సరాల లావణ్య, పన్నెండు సంవత్సరాల మీరా రాజ్‌లు కూడా యోగా గురువులుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరు 200 గంటలు యోగా శిక్షణ పూర్తిచేసి తరువాత నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన తర్వాత వీరికి యోగా గురువు గుర్తింపు పత్రం ఇస్తామని అశోక్ కుమార్ తెలిపారు. ఈ గుర్తింపు పత్రం అమెరికాకు చెందిన యోగా అలియాన్ ద్వారా ఇస్తామని, ఈ సర్టిఫికెట్‌తో ప్రపంచంలో ఎక్కడైనా యోగా శిక్షణ ఇవ్వవచ్చునని తెలిపారు.

ఈ–వేస్ట్ సమస్యను అధిగమించాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన స్పెగ్సీ సంస్థ


విద్యార్థులకు అవగాహన కల్పించిన స్పెగ్సీ సంస్థ నిర్వాహకులు

అల్విన్‌కాలనీ: ఈ–వేస్ట్ సమస్యను అధిగమించటానికి రీసైక్లింగ్ కంపెనీలు ముందుకుస్తున్నాయి. వాటిలో స్పెగ్సీ ఒకటి. స్పెగ్సీ సంస్థ శనివారం ఎల్లమ్మబండలోని జీపీహెచ్ స్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ పవన్‌రాజ్ నందేవ్ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. రీసైక్లింగ్ విధానాలను, ఈ–వేస్ట్‌ను కొనసాగిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాల గురించి వివరించారు. ఆపరేషన్ మేనేజర్ శ్రీవాణి, మానసవీణ శ్రీకాంత్, ఎ.శ్రీనివాస్, ప్రియాంక పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మోహన్ రావు, అంతయ్య, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాప్


మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోఆర్డినేటర్లు డా. ఆరతి, డా. నీరజ

బాలానగర్: జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఇటీవలే ప్రతిష్టాత్మకమైన క్వెస్ట్–2024 చొరవలో భాగంగా మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నది. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె. పి.సుప్రీతి నేతృత్వంలో మెషీన్ లెర్నింగ్ రంగంలో అవసరమైన నైపుణ్యాలు, పొల్గొనే వారిని సన్నద్ధం చేయటం వర్క్‌షాప్ లక్ష్యం. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, డా. ఆరతి, డా. నీరజ వర్క్‌షాపును విజయవంతంగా నిర్వహించేందుకు కీలకపాత్ర పోషించారు. వాల్‌మార్ట్ గ్లోబల్ టెక్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అంజనీ కుమార్ అందించిన అంతర్ దృష్టి సెషన్ వర్క్‌షాప్ ముఖ్యాంశాలలో ఒకటి. డేటా సైన్స్, స్టాటిస్టిక్స్, మెషీన్ లెర్నింగ్, డేటా అనాలసిస్‌లో అనుభవంతో అంజనీకుమార్ ఆకర్షించారు.

కనువిందు.. కూచిపూడి నృత్య ప్రదర్శన



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా శనివారం గురుకులం అకాడమీ కూచిపూడి నాట్యగురువు కళాజ్యోతి, లక్ష్మీతులసి శిష్యబృందం నృత్య ప్రదర్శనలతో అలరించారు. వినాయకకౌతం, జయము జయము, సాధించవే మనసా, తక్కువేమి మనకు, చిదంబరేశ్వర నటరాజ, శివతాండవం, జతిస్వరం, మరకతమణిమయ తదితర అంశాలను వేద, సత్య, రసజ్ఞ, కృతి, అనన్య, ఆధ్య, అలేఖ్య, శ్రీభవ్య, శ్రీవర్షిణీ ప్రదర్శించారు.

అన్నమయ్య స్వరార్చన..

కళాకారులు కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో శనివారం వివేక చూడామణి నాట్యాలయం శిష్యబృందం కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలను ప్రదర్శించారు. కళాకారులు శ్రీదాస్యం హవిష, తన్విశ్రీ పాలూరి, కోటికన్యాదానం హర్షిక్, రిషిక, అశితేక్షణ, సమంవితలు తమ నాట్య ప్రదర్శనలతో అలరించారు. భరతనాట్య కళాకారులు ప్రత్యూష, హేత్విక, దియా ఆనంది, దీక్ష మాసాడే, నిశితదాస్, మంతెన సాయి ప్రార్థన వర్మ, మధులికసాయి తదితరులు పాల్గొని మూషికవాహన, పుష్పాంజలి, జయ జనార్ధన, జతిస్వరం, అలరిపు, బ్రహ్మాంజలి, ఆనందతాండవం , అలాగే అన్నమయ్య సంకీర్తనలకు నృత్యార్చన చేశారు. సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ శోభరాజు కళాకారులను సత్కరించారు.

నేడు దేవాలయం వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు

అల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి, సప్తగిరి కాలనీ, చిత్తారమ్మ ఆలయం దగ్గర శ్రీ మల్లిఖార్జున స్వామి భ్రమరాంబిక, గొల్ల కేతమ్మ దేవాలయం 19వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు అగ్ని గుండాలు, గొలుసు తెంపుట, మల్లన్న బోనాలు వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజాకార్యక్రమాల్లో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సందెల సంధ్యకు డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ పొందిన సందెల సంధ్య

బాలానగర్: జేఎన్‌టీయూలో బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌లో సందెల సంధ్య బయో టెక్నాలజికల్ ఇంటర్వెన్షన్స్ ఫర్ ఎన్‌హాన్స్‌డ్ ప్రొడక్షన్ ఆఫ్ కర్క్యుమనైడ్స్ ఫ్రం హైరీ రూట్ కల్చర్స్ ఆఫ్ కరుమా లోంగా లిన్ అనే అంశంపై ప్రొఫెసర్ అర్చన గిరి పర్యవేక్షణలో చేసిన పరిశోధన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అకాడమిక్ మెరిట్ ఆధారంగా రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్‌నకు ఎంపికై జేఎన్‌టీయూ పరిశోధన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లను పూర్తి చేసి పలు జాతీయ, అంతర్జాతీయ పబ్లికేషన్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధనా పత్రాలు సమర్పించానని తెలిపారు. ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్‌లో అతిథి అధ్యాపకులుగా విధులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల 5కే రన్


5కే రన్‌లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

బాలానగర్: యూనివర్సిటీ క్యాంపస్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల 5కే రన్ శనివారం జరిగింది. జేఎన్‌టీయూ యూనివర్సిటీలోని క్యాంపస్ ఇంజనీరింగ్ మెకానికల్ డిపార్టుమెంట్ విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించనున్న ఫెస్ట్‌లో భాగంగా విద్యార్థులు 5కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏసీపీ కె.శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.వెంకటేశ్వరరావు, రెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకట నర్సింహారెడ్డి, డిపార్టుమెంట్ విభాగాధిపతి డాక్టర్ ఈ రాంజీ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ భ్రమర, డిపార్టుమెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ 'టిఫిన్ బైఠక్'


టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో కాంతారావు, నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ నాయకులు శనివారం మైత్రినగర్ ఉపాధ్యక్షుడు ఈరంటి సాయికుమార్ నివాసంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఎవరికి వారు తమ అల్పాహారాన్ని తెచ్చుకొని కలిసి తినటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కన్వీనర్ శ్రీకర్ రావు, సీనియర్ నాయకులు యాంజాల పద్మయ్య, యాంజాల మల్లేష్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు ఆకుల రాము, విశాల్, సాగర్, రామకృష్ణ, లహరి, ఇమ్రాన్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'లేటెస్ట్ అప్‌డేట్స్ ఇన్ కార్డియాలజీ' సదస్సు

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని 'టీహబ్' లో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 'లేటెస్ట్ అప్‌డేట్స్ ఇన్ కార్డియాలజీ' పేరిట శనివారం సదస్సు నిర్వహించారు. కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్(సీఎంఈ) ద్వారా ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్డియాలజీ అడ్వాన్స్‌మెంట్స్‌పై మెడికల్ ఫిజిషియన్లకు సదస్సులో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ అనిల్‌కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్స్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శరత్‌రెడ్డి ,వైద్యులు పాల్గొన్నారు.

'జనజాతర'కు తరలిన శ్రేణులు


హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ నుంచి భానుప్రసాద్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


జనజాతర సభకు తరలి వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కోటం రెడ్డి వినయ్ రెడ్డి, బండి రమేష్ తదితరులు


యాదగిరి, అమూల్య ఆధ్వర్యంలో తరలివెళుతున్న మహిళలు, నాయకులు


నల్లోల రాజేందర్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళుతున్న నాయకులు, కార్యకర్తలు



కూకట్‌పల్లి: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శనివారం తుక్కుగూడలో జరిగిన జనజాతర భారీ బహిరంగ సభకు వేల సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కైత్లాపూర్ నుంచి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 100 బస్సులకు కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటం రెడ్డి వినయ్ రెడ్డి, బండి రమేష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి: కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేసేందుకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నుంచి 15 బస్సులలో కార్యకర్తలు తరలినట్లు టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి చెప్పారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట నుంచి దండుగుల అమూల్య ఆధ్వర్యంలో మహిళలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలినట్లు చెప్పారు.

రాజేందర్ ఆధ్వర్యంలో....

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ అదేశానుసారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లోల రాజేందర్ మూడు బస్సుల్లో మహిళలు, కార్యకర్తలతో సభకు తరలి వెళ్లారు.

జనజాతర సభ..

భాగ్యనగర్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనజాతర సభకి భారీగా తరలి వెళ్లారు. హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ మంచికలపూడి భానుప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌ల నుంచి భారీగా తరలి వెళ్లారు.

అసలే నీటిఎద్దడి.. వృథా వద్దండి!

- రిక్షాపుల్లర్స్ కాలనీలో తాగునీరు రోడ్ల పాలు
- ప్రజలకు అవగాహన కల్పించని అధికారులు, ప్రజాప్రతినిధులు

అల్విన్‌కాలనీ: అసలే మండు వేసవి.. పైగా నగరంలో నీటి ఎద్దడి తీవ్రమవుతున్న వేళ.. రిక్షాపుల్లర్స్ కాలనీలో మాత్రం మంచినీరు రోడ్డుపాలవుతోంది. నీటి వృథాను అరికట్టే నాథుడేలేడు. ప్రభుత్వ పెద్దలు సుదూర ప్రాంతం నుంచి విలువైన తాగునీటిని నగరానికి తీసుకువచ్చి నగర ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపడుతుంటే, రిక్షాపుల్లర్స్ కాలనీ వాసులు ఇంటి ముందు సీసీ రోడ్లను శుభ్రం చేయటానికి, టాయిలెట్లు కడుగుకోవటానికి మంచినీటిని వాడుతున్నారు. మంచినీటిని సరిపడా పట్టుకున్న తరువాత నీటి కుళాయిలను రోడ్లపై వృథాగా వదిలివేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎదురు వారిపై దాడులకు దిగటం, దుర్భాషలాడటం ఇక్కడ పరిపాటిగా మారింది. మంచినీటి విలువ తెలియకుండా అధికారులు సైతం విచ్చలవిడిగా సమయం, సందర్భంగా లేకుండా నీటిని ఈ కాలనీకి సరఫరా చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కాలనీ వాసులకు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ మంచినీటి విలువపై అవగాహన కల్పించటంలేదు. రోడ్లపైనే బట్టలు ఉతకటం, స్నానాలు చేయటం, అంట్లు తోముకోవటం, మొక్కలకు మంచినీటిని వాడటం వంటి వాటి ద్వారా విలువైన తాగునీటిని వృథా చేస్తున్నారు. చిన్నారులు మంచినీటిపైపులతోనే సరదాగా ఆటలాడుతున్నారు. రహదారులపై గ్యాలన్ల కొద్దీ తాగునీరు ప్రవహించి మురుగునీటిలో కలిసిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ కాలనీలో పర్యటించి విలువైన తాగునీరు వృథా కాకుండా ఈ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.


రిక్షాపుల్లర్స్ కాలనీలో రహదారులపై ఏరులై పారుతున్న మంచినీరు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132

చెత్తాచెదారం తొలగింపు



నాడు రామకృష్ణ వీధిలో పేరుకుపోయిన చెత్తకుప్పలు

అల్విన్‌కాలనీ: 'చెత్తాచెదారం తొలగించండి'శీర్షికన శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త డంపింగ్ ప్రాంతంగా మారి ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై 'సాక్షి'లో శనివారం వార్తాకథనం ప్రచురితమైంది. జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది జేసీబీ సహాయంతో చెత్తను ఎత్తి దూర ప్రాంతానికి తరలించారు. దీంతో స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..



నేడు జేసీబీ సహాయంతో తొలగిస్తున్న చెత్తకుప్పలు

ఈ–వేస్ట్ సమస్యను అధిగమించాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన స్పెగ్సీ సంస్థ



విద్యార్థులకు అవగాహన కల్పించిన స్పెగ్సీ సంస్థ నిర్వాహకులు

అల్విన్‌కాలనీ: ఈ–వేస్ట్ సమస్యను అధిగమించటానికి రీసైక్లింగ్ కంపెనీలు ముందుకుస్తున్నాయి. వాటిలో స్పెగ్సీ ఒకటి. స్పెగ్సీ సంస్థ శనివారం ఎల్లమ్మబండలోని జీపీహెచ్ స్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ పవన్‌రాజ్ సందేవ్ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. రీసైక్లింగ్ విధానాలను, ఈ–వేస్ట్‌ను కొనసాగిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాల గురించి వివరించారు. ఆపరేషన్ మేనేజర్ శ్రీవాణి, మానసవీణ శ్రీకాంత్, ఎ.శ్రీనివాస్, ప్రియాంక పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మోహన్ రావు, అంతయ్య, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాప్

బాలానగర్: జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఇటీవలే ప్రతిష్ఠాత్మకమైన క్వెస్ట్–2024 చొరవలో భాగంగా మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నది. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె. పి.సుప్రీతి నేతృత్వంలో మెషీన్ లెర్నింగ్ రంగంలో అవసరమైన నైపుణ్యాలు, పాల్గొనే వారిని సన్నద్ధం చేయటం వర్క్‌షాప్ లక్ష్యం. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, డా. ఆరతి, డా. నీరజ వర్క్‌షాపును విజయవంతంగా నిర్వహించేందుకు కీలకపాత్ర పోషించారు. వాల్‌మార్ట్ గ్లోబల్ టెక్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అంజనీ కుమార్ అందించిన అంతర్ దృష్టి సెషన్ వర్క్‌షాప్ ముఖ్యాంశాలలో ఒకటి. డేటా సైన్స్, స్టాటిస్టిక్స్, మెషీన్ లెర్నింగ్, డేటా అనాలసిస్‌లో అనుభవంతో అంజనీకుమార్ ఆకర్షించారు.



మెషీన్ లెర్నింగ్ వర్క్‌షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోఆర్డినేటర్లు డా. ఆరతి, డా. నీరజ

కనువిందు.. కూచిపూడి నృత్య ప్రదర్శన

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా శనివారం గురుకులం అకాడమీ కూచిపూడి నాట్యగురువు కళాజ్యోతి, లక్ష్మీతులసి శిష్యబృందం నృత్య ప్రదర్శనలతో అలరించారు. వినాయకకౌతం, జయము జయము, సాధించవే మనసా, తక్కువేమి మనకు, చిదంబరేశ్వర నటరాజ, శివతాండవం, జతిస్వరం, మరకతమణిమయ తదితర అంశాలను వేద, సత్య, రసజ్ఞ, కృతి, అనన్య, ఆధ్య, అలేఖ్య, శ్రీభవ్య, శ్రీవర్షిణీ ప్రదర్శించారు.

అన్నమయ్య స్వరార్చన..

కళాకారులు కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో శనివారం వివేక చూడామణి నాట్యాలయం శిష్యబృందం కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలను ప్రదర్శించారు. కళాకారులు శ్రీదాస్యం హవిష, తన్విశ్రీ పాలూరి, కోటికన్యాదానం హర్షిక్, రిషిక, అశితేక్షణ, సమంవితలు తమ నాట్య ప్రదర్శనలతో అలరించారు. భరతనాట్య కళాకారులు ప్రత్యూష, హేత్విక, దియా ఆనంది, దీక్ష మాసాడే, నిశితదాస్, మంతెన సాయి ప్రార్థన వర్మ, మధులికసాయి తదితరులు పాల్గొని మూషికవాహన, పుష్పాంజలి, జయ జనార్దన, జతిస్వరం, అలరిపు, బ్రహ్మాంజలి, ఆనందతాండవం , అలాగే అన్నమయ్య సంకీర్తనలకు నృత్యార్చన చేశారు. సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ శోభరాజు కళాకారులను సత్కరించారు.



మల్కాజ్‌గిరి ఈసారి బీజేపీదే: ఈటల



కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, తదితరులు

కూకట్‌పల్లి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఈసారి మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ ఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్, గౌరవ అతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దేశం రూపురేఖలు మారిపోయాయని, టెర్రరిస్టుల దాడులు లేవని తెలిపారు. మాధవరం కాంతరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని, విద్యావంతులు, మేధావులు, సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ లీగల్ సభ్యులు రామచంద్రరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్‌రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కమిటి సభ్యులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కూకట్‌పల్లి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం శనివారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు బీజేపీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించిన బీజేపీ అనేక ఒడిదుడుకులకు నిలబడి నేడు దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా రూపాంతం చెందిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 400పైగా స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమశేఖర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, చలపతిరావు, రాము, అనిల్, సంతోష్, అర్జున్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మోతీనగర్: బీజేపీఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ కమిటీ హాలులో బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయకుమార్, సెక్రెటరీ బొంత హరికృష్ణ, నాయకులు ఏడుకొండలు, చెల్లయ్య, నార్లపురం శ్రీనివాస్, కమ్మరి రామకృష్ణ, పులిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, రవియాదవ్, జలంధర్, పూజారామ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జెండా ఎగరవేసిన కాంతారావు, బీజేపీ నాయకులు తదితరులు



జెండాను ఆవిష్కరించిన శ్రీనివాస్ యాదవ్

నేడు దేవాలయం వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు

అల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి, సప్తగిరి కాలనీ, చిత్తారమ్మ ఆలయం దగ్గర శ్రీ మల్లిఖార్జున స్వామి భ్రమరాంబిక, గొల్ల కేతమ్మ దేవాలయం 19వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు అగ్ని గుండాలు, గొలుసు తెంపుట, మల్లన్న బోనాలు వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజాకార్యక్రమాల్లో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సందెల సంధ్యకు డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ పొందిన సందెల సంధ్య

బాలానగర్: జేఎన్‌టీయూలో బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌లో సందెల సంధ్య బయో టెక్నాలజికల్ ఇంటర్వెన్షన్స్ ఫర్ ఎన్‌హాన్స్‌డ్ ప్రొడక్షన్ ఆఫ్ కర్క్యుమనైడ్స్ ఫ్రం హైరీ రూట్ కల్చర్స్ ఆఫ్ కరుమా లోంగా లిన్ అనే అంశంపై ప్రొఫెసర్ అర్చన గిరి పర్యవేక్షణలో చేసిన పరిశోధన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అకాడమిక్ మెరిట్ ఆధారంగా రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్‌నకు ఎంపికై జేఎన్‌టీయూ పరిశోధన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లను పూర్తి చేసి పలు జాతీయ, అంతర్జాతీయ పబ్లికేషన్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధనా పత్రాలు సమర్పించానని తెలిపారు. ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్‌లో అతిథి అధ్యాపకులుగా విధులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల 5కే రన్



5కే రన్‌లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

బాలానగర్: యూనివర్సిటీ క్యాంపస్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల 5కే రన్ శనివారం జరిగింది. జేఎన్‌టీయూ యూనివర్సిటీలోని క్యాంపస్ ఇంజనీరింగ్ మెకానికల్ డిపార్టుమెంట్ విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించనున్న ఫెస్ట్‌లో భాగంగా విద్యార్థులు 5కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏసీపీ కె.శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.వెంకటేశ్వరరావు, రెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిష్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకట నర్సింహారెడ్డి, డిపార్టుమెంట్ విభాగాధిపతి డాక్టర్ ఈ రాంజీ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ భ్రమర, డిపార్టుమెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ 'టిఫిన్ బైఠక్'



టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో కాంతారావు, నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ నాయకులు శనివారం మైత్రినగర్ ఉపాధ్యక్షుడు ఈరంటి సాయికుమార్ నివాసంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఎవరికి వారు తమ అల్పాహారాన్ని తెచ్చుకొని కలిసి తినటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కన్వీనర్ శ్రీకర్ రావు, సీనియర్ నాయకులు యాంజాల పద్మయ్య, యాంజాల మల్లేష్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు ఆకుల రాము, విశాల్, సాగర్, రామకృష్ణ, లహరి, ఇమ్రాన్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'లేటెస్ట్ అప్‌డేట్స్ ఇన్ కార్డియాలజీ' సదస్సు

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని 'టీహబ్' లో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 'లేటెస్ట్ అప్‌డేట్స్ ఇన్ కార్డియాలజీ' పేరిట శనివారం సదస్సు నిర్వహించారు. కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్(సీఎంఈ) ద్వారా ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్డియాలజీ అడ్వాన్స్‌మెంట్స్‌పై మెడికల్ ఫిజీషియన్లకు సదస్సులో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ అనిల్‌కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్స్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శరత్‌రెడ్డి ,వైద్యులు పాల్గొన్నారు.

అసలే నీటిఎద్దడి.. వృథా వద్దండి!

- రిక్షాపుల్లర్స్ కాలనీలో తాగునీరు రోడ్ల పాలు
- ప్రజలకు అవగాహన కల్పించని అధికారులు, ప్రజాప్రతినిధులు

అల్విన్‌కాలనీ: అసలే మండు వేసవి.. పైగా నగరంలో నీటి ఎద్దడి తీవ్రమవుతున్న వేళ.. రిక్షాపుల్లర్స్ కాలనీలో మాత్రం మంచినీరు రోడ్డుపాలవుతోంది. నీటి వృథాను అరికట్టే నాథుడేలేడు. ప్రభుత్వ పెద్దలు సుదూర ప్రాంతం నుంచి విలువైన తాగునీటిని నగరానికి తీసుకువచ్చి నగర ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపడుతుంటే, రిక్షాపుల్లర్స్ కాలనీ వాసులు ఇంటి ముందు సీసీ రోడ్లను శుభ్రం చేయటానికి, టాయిటెట్లు కడుగుకోవటానికి మంచినీటిని వాడుతున్నారు. మంచినీటిని సరిపడా పట్టుకున్న తరువాత నీటి కుళాయిలను రోడ్లపై వృథాగా వదిలివేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎదురు వారిపై దాడులకు దిగటం, దుర్భాషలాడటం ఇక్కడ పరిపాటిగా మారింది. మంచినీటి విలువ తెలియకుండా అధికారులు సైతం విచ్చలవిడిగా సమయం, సందర్భంగా లేకుండా నీటిని ఈ కాలనీకి సరఫరా చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కాలనీ వాసులకు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ మంచినీటి విలువపై అవగాహన కల్పించటంలేదు. రోడ్లపైనే బట్టలు ఉతకటం, స్నానాలు చేయటం, అంట్లు తోముకోవటం, మొక్కలకు మంచినీటిని వాడటం వంటి వాటి ద్వారా విలువైన తాగునీటిని వృథా చేస్తున్నారు. చిన్నారులు మంచినీటిపైపులతోనే సరదాగా ఆటలాడుతున్నారు. రహదారులపై గ్యాలన్ల కొద్దీ తాగునీరు ప్రవహించి మురుగునీటిలో కలిసిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ కాలనీలో పర్యటించి విలువైన తాగునీరు వృథా కాకుండా ఈ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



రిక్షాపుల్లర్స్ కాలనీలో రహదారులపై ఏరులై పారుతున్న మంచినీరు

'జనజాతర'కు తరలిన శ్రేణులు



హైదర్‌నగర్, అల్విన్‌కాలనీ నుంచి భానుప్రసాద్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



జనజాతర సభకు తరలి వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కోటం రెడ్డి వినయ్ రెడ్డి, బండి రమేష్ తదితరులు



యాదగిరి, అమూల్య ఆధ్వర్యంలో తరలివెళుతున్న మహిళలు, నాయకులు



నల్లోల రాజేందర్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళుతున్న నాయకులు, కార్యకర్తలు



కూకట్‌పల్లి: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శనివారం తుక్కుగూడలో జరిగిన జనజాతర భారీ బహిరంగ సభకు వేల సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కైత్లాపూర్ నుంచి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 100 బస్సులకు కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటం రెడ్డి వినయ్ రెడ్డి, బండి రమేష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి: కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేసేందుకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నుంచి 15 బస్సులలో కార్యకర్తలు తరలినట్లు టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి చెప్పారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట నుంచి దండుగుల అమూల్య ఆధ్వర్యంలో మహిళలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలినట్లు చెప్పారు.

రాజేందర్ ఆధ్వర్యంలో....

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ ఆదేశానుసారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లోల రాజేందర్ మూడు బస్సుల్లో మహిళలు, కార్యకర్తలతో సభకు తరలి వెళ్లారు.

జనజాతర సభ..

భాగ్యనగర్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనజాతర సభకి భారీగా తరలి వెళ్లారు. హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ మంచికలపూడి భానుప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం హైదర్‌నగర్, అల్విన్‌కాలనీ డివిజన్‌ల నుంచి భారీగా తరలి వెళ్లారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి భేటీ

అల్విన్‌కాలనీ: చంద్రగార్డెన్స్‌లో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్‌యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొనున్నారు.

నేడు ఇఫ్తార్ విందు

మోతీనగర్: అల్లాపూర్ ఎస్‌డీ ఫంక్షన్ హాలులో మహిళలకు నేడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ సబిహా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొనున్నారు.

వినూత్న రీతిలో ఈటల ప్రచారం



ఫ్లాష్‌మాబ్‌తో ప్రచారం నిర్వహిస్తున్న యువకులు

మూసాపేట: బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రచారం వినూత్న రీతిలో సాగుతోంది. పలువురు కళాకారులు, యువకులు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. శనివారం మూసాపేట డివిజన్ హనుమాన్ చౌక్‌వద్ద రాజేందర్‌కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాటలతో ఫ్లాష్‌మాబ్ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించారు.

వారాంతపు కూరగాయల సంత

మోతీనగర్: మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీలో ప్రతి ఆదివారం వారాంతపు కూరగాయల సంత కొనసాగుతుంది. ఈ సంతలో తాజా కూరగాయలు, పండ్లు, పూలు, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు అందుబాటులో ఉంటాయి. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్ చౌరస్తా, సెంట్రల్ అల్లాపూర్‌శ్రీ వివేకానంద నగర్, శ్రీ గణేష్ నగర్, ఆర్‌కే సొసైటీలలో కూడా వారాంతపు కూరగాయల సంత కొనసాగుతుంది.

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు శనివారం కిలోకి రూపాయలలో ఈ విధంగా ఉన్నాయి. టమాట 17, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జిమిర్చి 28, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజి 18, బీన్స్ 45, క్యారెట్ 23, గోబిపువ్వు 18, దొండకాయ 18, చిక్కుడుకాయ 45, గోరుచిక్కుడు 23, బీట్‌రూట్ 23, క్యాప్సికం 65, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 16, సొరకాయ 7, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 10 నుంచి 15, అరటికాయ 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 18, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 55 నుంచి 60, మునగకాయలు 4 నుంచి 5, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 200, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగ నూనె 165, పామాయిల్ నూనె 97.

బడుగుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

మోతీనగర్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కే జావిద్ ఆలీ అన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వి.రామారావు నగర్ నుంచి తుక్కుగూడలో జరిగే జనజాతర సభకు ఎస్‌కే జావిద్ ఆలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కుగూడకు తరలి వెళ్లిన వారిలో ఎం. నరసింహ యాదవ్, వెంకట్, రఫీ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

10న పీఎఫ్ ఖాతాదారుల కోసం 'నిధి ఆప్‌కే నికత్'

మూసాపేట: కూకట్‌పల్లిలో ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయంలో 'నిధి ఆప్‌కే నికత్'నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ డాక్టర్ హేమంత్ తెలిపారు. ఈ నెల 10న ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ టెర్మినల్‌లో గల రెండో అంతస్తులోని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని, కూకట్‌పల్లి, మియాపూర్ లింగంపల్లి, బీహెచ్ఇఎల్, జీడిమెట్ల, సనత్‌నగర్‌లలోని ఖాతాదారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్‌లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్‌కుమార్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి.బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఎమ్మెల్సీ అమీర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్‌కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అందులో అందరూ కలిసి పాల్గొనటం మత సామరస్యానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ హుస్సేన్ మహమ్మద్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేష్మ, నాయకులు బాణాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై శిక్షణ

హఫీజ్‌పేట్: చందానగర్‌లోని అంబేడ్కర్ కళ్యాణ మండపంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఓపీఓలకు శనివారం ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, చందానగర్ డీసీ వంశీకృష్ణలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఫారం 12లపై సుమారు 229 మంది ఓపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారన్నారు.

పిన్న వయస్సు యోగా శిక్షకురాలు ఆర్యాహి

పంజగుట్ట: భారతదేశంలోనే అత్యంత చిన్న వయస్సు యోగా గురువుగా ముంబైకి చెందిన ఆర్యాహి గుర్తింపు పొందింది. కేవలం ఏడు సంవత్సరాల వయస్సులోనే యోగా గురువుగా శనివారం సోమాజిగూడలోని భోధీ యోగా ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపక డైరెక్టర్ అశోక్ కుమార్ వంకినేని చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. వీరి ఇంట్లో ఆర్యాహి తల్లి దీప్తి అగర్వాల్, తండ్రి శరత్, సోదరుడు ఆతీక్ష్ అందరూ యోగా గురువులే కావడం విశేషం. ఆర్యాహితో పాటు ఖైరతాబాద్, ఆనంద్‌నగర్‌కు చెందిన ఎనిమిది సంవత్సరాల లావణ్య, పన్నెండు సంవత్సరాల మీరా రాజ్‌లు కూడా యోగా గురువులుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరు 200 గంటలు యోగా శిక్షణ పూర్తిచేసి తరువాత నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన తర్వాత వీరికి యోగా గురువు గుర్తింపు పత్రం ఇస్తామని అశోక్ కుమార్ తెలిపారు. ఈ గుర్తింపు పత్రం అమెరికాకు చెందిన యోగా అలియాన్స్ ద్వారా ఇస్తామని, ఈ సర్టిఫికెట్‌తో ప్రపంచంలో ఎక్కడైనా యోగా శిక్షణ ఇవ్వవచ్చునని తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132